క్లుప్తంగా

రేపు గడప గడపకు మన ప్రభుత్వం

యర్రగొండపాలెం: స్థానిక సచివాలయం-2 పరిధిలో ఈ నెల 30వ తేదీన గడప గడపక మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం.రంగసుబ్బరాయుడు శుక్రవారం తెలిపారు. సాయంత్రం 3 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరవుతారని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని పీఆర్ కాలనీ సమీపం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 31వ ఆరాధన మహోత్సవం శనివారం నుంచి ఆదివారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘ నాయకుడు రంగాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అభిషేకం, కలశ పూజ వంటి భక్తి కార్యక్రమాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో భక్తులకు అన్నదానం చేయనున్నారు.

నత్త గుల్లల నష్టాన్ని అరికట్టాలి

తాళ్లూరు: ఉద్యాన పంటల్లో నత్త గుళ్లల నష్టాన్ని అరికట్టాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. బొద్దికూరపాడు పొలాల్లో సాగు చేసిన ఉద్యాన వన పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. నత్త గుళ్లలతో కలిగే నష్టాలు, వాటి నివారణ చర్యలు వివరించారు. వీఏఏ అజ్మీర్ పాల్గొన్నారు.

వైభవంగా ప్రార్థన మందిర ప్రతిష్ట

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ఏబీఎం పాలెంలో తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చ్ నూతన ప్రార్థన మందిర ప్రతిష్ట శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రతిష్ట కార్యక్రమానికి ప్రసంగీకులు సజీవరాజు, ఇమ్మానియేల్, దివాకర్, జడ్సన్, పల్లె విలియం బాబు, జడీ లక్ష్మయ్య, కటికల ప్రభుదానం, వెంకటయ్య, ఎలకపాటి పెద్దగురవయ్య, పాల్గొన్నారు. సంఘకాపరి కృపాకర్, సంఘ సెక్రటరీ జోలు దేవదానం ప్రభువు ఏసు జనుల పట్ల చూపిన ప్రేమానురాగాలు వివరించారు.

ఆర్‌బీకే తనిఖీ

పుల్లలచెరువు: మండలంలోని మర్రివేముల రైతు భరోసా కేంద్రాన్ని వ్యవసాయాధికారి సుదీర్‌బాబు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ లోపు గ్రామాల్లో అర్హులైన రైతులు ఉంటే రైతు భరోసాకు దరఖాస్తు చేసుకునేలా సిబ్బంది చూడాలన్నారు. పీఎం కిసాన్‌కు కూడా ఈ నెల 30వ తేదీలోపు ఈకేవైసీ చేసుకోవాలన్నారు. రైతులకు మిరప విత్తనాలు కావాలంటే ఆర్‌బీకేలో సంప్రదించవచ్చన్నారు.

పెద్దదోర్నాలలో ఉచిత యోగా శిబిరం

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మే 1వ తేదీ నుంచి ఉచిత యోగా శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. బుద్ధ యోగా హెల్త్ ఫౌండేషన్ సభ్యులు సయ్యద్ వలి, ఆయూష్ రాష్ట్ర విద్యాశాఖ సహకారంలో జూన్ 3వ తేదీ వరకు శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యోగా మాస్టర్లు మహేశ్వరరెడ్డి, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నారు.

నేడు నవోదయ పరీక్ష

దొనకొండ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పరీక్షల చీఫ్ వీవీ రామాంజనేయులు తెలిపారు. గతంలో మండలంలోని విద్యార్థులు మార్కాపురం వెళ్లి పరీక్షలు రాసేవారని, నేడు ఇటువంటి సమస్య లేకుండా విద్యాశాఖ అధికారులు దొనకొండకు నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రం మంజూరు చేయడం సంతోషమన్నారు. ఈ ఏడాది 240 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. పరీక్షల అబ్జర్వర్ జోసఫ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సమయపాలన పాటించి తమ పిల్లలను సకాలంలో పరీక్షకు తీసుకురావాలని రామాంజనేయులు కోరారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మార్కాపురం టౌన్: మున్సిపల్ పురపాలక సంఘంలో కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని శనివారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ శుక్రవారం తెలిపారు. సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

దర్శి టౌన్: ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని తూర్పు చౌటపాలెం రోడ్‌లో శుక్రవారం మోదీని గద్దె దించండి-దేశాన్ని కాపాడండి..అంటూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార భేరీలో భాగంగా బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సీపీఎం, సీపీఎం కార్యవర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. వెంకటరావు, కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

● మున్సిపల్ శాఖ మంత్రి సురేష్



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

మార్కాపురం: ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని డాక్టర్ సామ్యూల్ జార్జ్ ఫార్మసీ కళాశాల 22వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో డాక్టర్ జార్జి జిల్లాలోనే మొదటిసారిగా మార్కాపురంలో ఇంజినీరింగ్, ఫార్మసి కళాశాలను ఏర్పాటు చేసి అందుబాటులోకి తెచ్చారన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఉన్నత లక్ష్యం ఉన్నప్పుడే ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మంచి విద్యను అందిస్తున్న జార్జి విద్య సంస్థల యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని అభినందించారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థులు ఫార్మసి రంగంలో ఉన్నత స్థాయిలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తూ ఫార్మసి రంగంలో పరిశోధన స్థానంలో ఉన్నారన్నారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తానన్నారు. జార్జి విద్యాసంస్థల డైరెక్టర్ విశాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సిబ్బందికి మంత్రి సురేష్ బహుమతులు అందించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ వై రాజ జయరావు, డాక్టర్ స్టెల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధులు మెరుగు పరుచుకోవాలి


మాట్లాడుతున్న ఏరియా కో ఆర్డినేటర్ వసుంధరాదేవి

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా నగదుతో మహిళలు తమ జీవనోపాధులు మెరుగు పరుచుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథం దర్శి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ వసుంధరాదేవి అన్నారు. స్థానిక ఆ సంస్థ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సంఘ ప్రతినిధులు, వీఓఏల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రుణ మాఫీ కార్యక్రమంలో భాగంగా మూడో విడత ఆసరా నగదును సంఘాల బ్యాంక్ ఖాతాలకు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఆయా సంఘాల్లోని మహిళలు వారికి ఆశక్తి ఉన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. క్రమం తప్పకుండా గ్రామ సంఘ సమావేశాలు నిర్వహించి నెల వారీ లావాదేవీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరం ఆడిట్‌ను పూర్తి చేయాలన్నారు. జగనన్న పాలవెల్లువ కేంద్రాల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో స్త్రీనిధి మేనేజర్ పవన్ కళ్యాణ్, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాహుల్


రికార్డులు తనిఖీ చేస్తున్న డాక్టర్ రాహుల్

పుల్లలచెరువు: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మార్కాపురం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాహుల్ ఆదేశించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను సందర్శించి రికార్డులు, ఓపీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో వైద్య సేవలు, కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కంటి వెలుగు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. 104 సేవల నివేదికలను జిల్లా కార్యాలయానికి అందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని సామాన్యులకు అందిస్తోందని చెప్పారు. సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించేది లేదని డాక్టర్ రాహుల్ హెచ్చరించారు. స్థానిక వైద్యులు నాగార్జున్, లక్ష్మీనరసింహస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మసీ పరిశోధనపై దృష్టి పెట్టాలి

● వెన్నా హనుమారెడ్డి



మాట్లాడుతున్న వెన్నా హనుమారెడ్డి

మార్కాపురం టౌన్: ఫార్మసీ రంగంలోని విద్యార్థులు కొత్తగా వస్తున్న వ్యాధుల నివారణకు మందుల పరిశోధన పై దృష్టి పెట్టాలని వీహెచ్‌ఆర్ విద్యా సంస్థల కార్యదర్శి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర అన్నారు. శుక్రవారం చైతన్య కాలేజి ఆఫ్ ఫార్మసీ విద్యార్థుల వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రజలు వివిధ రకాల కొత్త జబ్బులతో భయాందోళనకు గురవుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో మంచి డ్రగ్స్‌ను కనిపెట్టాల్సిన బాధ్యత ఫార్మసీ రంగంపై ఉందన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, ధార్వి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ సీహెచ్ తులసి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, ఏఓ రవీంద్రరెడ్డి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం హనుమారెడ్డిని సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు


ముస్తాబైన చెన్నకేశవస్వామి

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్ల గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవస్వామి, పార్వతి సమేత రాజనగరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం చెన్నకేశవస్వామికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళ వాయిద్యాలతో స్వామి వారిని ఎల్లటేనుగు వాహన ఉత్సవం నిర్వహించారు. ఉత్సవ ఉభయ దాతలుగా గొంటువారిపల్లి, మూలెవారిపల్లి గ్రామస్తులు వ్యవహరించారు. వేదపండితులు నంద్యాల వెంకట కృష్ణ కిరణ్, సుదురుపాటి వెంకటకృష్ణారావు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవంలో ప్రజలు స్వామివారికి వారు పోసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మద్దూరి, చెన్నారెడ్డి, చాగంరెడ్డి, గంగవరపు కుటుంబాల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. బంధుమిత్రుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది. శనివారం శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

లాడ్జి యజమానులు అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎస్‌ఐ మల్లికార్జున

పొదిలి: లాడ్జిలను నిర్వహించే యజమానులు రోజువారిగా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మల్లిఖార్జున సూచించారు. శుక్రవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించారు. లాడ్జిలో ఉండే సౌకర్యాల గురించి ఆరా తీశారు. తప్పని సరిగా ఆధార్ కార్డు, ఇతర వివరాలను పరిశీలించిన తరువాతనే వినియోగదారులకు అనుమతి ఇవ్వాలన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగితే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. నిర్వహణకు సంబంధించి పలు సూచనలు, సలహాలు చేశారు.

హౌసింగ్ లబ్ధిదారులతో ముఖాముఖి


జగనన్న కాలనీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీలో జగనన్న కాలనీలను నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, హౌసింగ్ సిబ్బంది శుక్రవారం ముఖాముఖి అయ్యారు. హౌసింగ్, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా జగనన్న లేఔట్లను శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదారులు త్వరలో గృహాలు నిర్మించుకోవాలని సూచించారు. డ్వాక్రా మహిళలకు రుణ సౌకర్యం కల్పిస్తామని ఎంపీడీఓ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలను త్వరలో పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని చెప్పారు. లబ్ధిదారులకు వెంటనే బిల్లులు వచ్చే విధంగా చూడాలని హౌసింగ్ సిబ్బందిని ఎంపీడీఓ ఆదేశించారు. వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కౌన్సిలర్ల చర్చ

దర్శి టౌన్: నగర పంచాయతీ సమావేశం శుక్రవారం చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కౌన్సిలర్ వీసీ రెడ్డి పట్టణంలోని ఆక్రమణలు కొంతభాగం తొలగించారని, మిగిలిన వాటిని కూడా తొలగించాల్సిన ఆవశ్యకతను సభ దృష్టికి తీసుకొచ్చారు. చింతలపాలెం చేపల చెరువు వేలం పాట నగదు రికవరీ విషయమై చర్చించారు. చట్టపరమైన చర్యలు తీసుకుని రికవరీ చేయనున్నట్లు కమిషనర్ మహేశ్వరరావు సభ్యులకు తెలిపారు. పలు తీర్మానాలు ఆమోదించారు. వైస్ చైర్మన్‌లు స్టీవెన్, తలారి కోటయ్య, కమిషనర్ మహేశ్వరరావు, కౌన్సిలర్లు మేడగం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, మోహన్ బాబు, బాబు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలిరెడ్డి మృతి


సూరా బాలిరెడ్డి (ఫైల్)

అర్ధవీడు (కంభం): అర్ధవీడు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సూరా బాలిరెడ్డి (65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డిలు వచ్చి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, వైఎస్సార్ సీపీ నాయకులు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కడప వంశీధరరెడ్డి, నన్నెబోయిన రవికుమార్ యాదవ్, జయసింహారెడ్డి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు.

ట్రాక్టర్ బోల్తా

అర్ధవీడు (కంభం): ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటన మోహిద్దీన్‌పురం సమీపంలో శుక్రవారం జరిగింది. వివరాలు.. కంభం నుంచి ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వెనుక టైరు గాలి తగ్గిపోవడంతో మోహిద్దీన్‌పురం వద్ద బోల్తా పడింది డ్రైవర్ అప్రమత్తమై దూకేయడంతో ప్రమాదం జరగలేదు.

వైభవంగా కోదండరామస్వామి ఉత్సవాలు

త్రిపురాంతకం: శ్రీకోదండరామస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మహిళలు కుంకుమార్చనలు చేశారు. విష్ణు సహస్రనామ పారాయణం, నగర సంకీర్తన, ఉత్సవ మూర్తుల ఊరేగింపు వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేక ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ముండ్లమూరు: మండల కేంద్రం ముండ్లమూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం మూడు గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భూరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేసి సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, గృహ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బేస్తవారిపేట: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సన్యాసిరావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని డిప్యూటీ డీఈ శుక్రవారం తెలిపారు. పట్టణంలో తర్లుపాడు రోడ్డు, విద్యా నగర్, ఎస్సీబీసీ కాలనీ, భగత్ సింగ్ కాలనీ, కొండేపల్లెరోడ్డు, కరెంటు ఆఫీస్, మండలంలోని వేములకోటలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం


కేక్ కట్ చేస్తున్న బాలబాలికలు

కంభం: స్థానిక నాయక్ వీధిలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల, పార్కు వీధి, బోర్డు స్కూలు, ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సరదాగా గడిపారు. కేక్ కట్ చేసి ఆత్మీయ అనుభూతులు, ఆనందాలు పంచుకున్నారు. పీఎంసీ చైర్మన్‌లు ఖాసిం పీరా, మహానందరెడ్డి, శిరీష, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రహమతున్నిసా బేగం, గపూర్, రహమత్, ఖాసిం పీరా, సీఆర్పీలు మురళి, శైలజ, రామలింగయ్య, బాబూరావు, నాయక్ పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు


స్టిక్కర్‌లు అందిస్తున్న ఎంపీపీ, సర్పంచ్


ప్రచారంలో పాల్గొన్న కో ఆప్షన్ సభ్యురాలు వనజాక్షి

మార్కాపురం టౌన్: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 35వ వార్డులో కోఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి శుక్రవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి స్టిక్కర్లు అంటించారు. వార్డులోని ప్రజలచేత పీపుల్స్ సర్వేలో భాగంగా ప్రశ్నలు అడిగి రసీదులు అందజేశారు. ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు. సుమారు 600 కుటుంబాలను కలసి పార్టీ రాష్ట్ర అభివృద్ధిపై వివరించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నారెడ్డి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

తర్లుపాడులో..

తర్లుపాడు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కార్యక్రమం మండల కేంద్రమైన తర్లుపాడు బీసీ కాలనీలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ తిరుగుతూ జగనన్న ప్రవేశ పట్టిన పథకాలను వివరించారు. ప్రజా మద్దతు సర్వేలో భాగంగా ప్రశ్నలు అడిగి పీపుల్స్ సర్వే నిర్వహించారు. ఇంటి యజమాని అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్‌ను అంటించారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ పీ వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, గృహసారథులు, నాయకులు నాగమణి, వరలక్ష్మి, చిన్న మల్లయ్య, కొండయ్య, వెలుగు వెంకటేశ్వర్లు, నారాయణమ్మ, శ్రీను, పెద్ద మల్లికార్జున, గాలయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, మస్తాన్, వలీ, గురవయ్య, ఎక్స్ వార్డు నెంబర్ కాశయ్య, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నే మా భవిష్యత్' ర్యాలీ

దర్శి టౌన్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. పొదిలి రోడ్‌లోని దద్దాలమ్మ అమ్మ వారి గుడి నుంచి ర్యాలీ ప్రారంభమై గడియారం స్తంభం సెంటర్‌లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడతారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెంకటరెడ్డి కోరారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం


నీటి డ్రమ్మును పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

పెద్దారవీడు: ఇంటి పరిసరాలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటామని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ సుభానీ అన్నారు. పెద్దారవీడులో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి ముందు కాలువల్లో మురుగు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు పారేలా చూసుకోవాలని, నీటి తొట్లు, ఎయిర్ కూలర్‌లో నీరు నిల్వ లేకుండా వారానికి ఒకసారి మార్చుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి బొండాలను తగలబెట్టాలన్నారు. దోమలు కుట్టకుండా ఉండాలంటే దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగానది పుష్కర ప్రాశస్త్య పుస్తకావిష్కరణ

మార్కాపురం: ప్రస్తుతం జరుగుతున్న గంగానది పుష్కరాల సందర్భంగా గంగానది పుష్కర ప్రాశస్త్యంపై మార్కాపురానికి చెందిన ప్రముఖ రచయిత స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ రచించిన గ్రంథాన్ని శుక్రవారం పుణ్యక్షేత్రమైన కాశీలో అఖిల భారత బ్రాహ్మణ కరివెన నిత్యాన్నదాన సత్రంలో ఆవిష్కరించినట్లు సత్రం కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్, కోశాధికారి గోపాలుని హరిహరరావు తెలిపారు. ఇందులో గంగానది పుష్కర ప్రాశస్త్యం పూజ విధానాలు, అర్ఘ్యము, పిండప్రదానం, స్నానం తదితర అంశాలను రచయిత చక్కగా వివరించారని తెలిపారు. అనంతరం పండితులకు పంపిణీ చేశారన్నారు.

యానాదుల భూమిని పరిరక్షించాలి

దర్శి టౌన్: మండలంలోని రాజంపల్లి సర్వే నంబర్ 1071లో ఐదు దశాబ్దాలుగా యానాదులు సాగు చేసుకుంటున్న రెండు ఎకరాలను కొందరు ఆక్రమణదారులు ఆక్రమణకు పూనుకున్నారని, వెంటనే ఆ భూమిని రక్షించాలని తహసీల్దార్‌కు శుక్రవారం దళిత, ప్రజా పరిరక్షణ సమితి నాయకులు వినతి పత్రం అందించారు. ముందుగా ఆయా కుటుంబాలతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పొట్లూరి లక్ష్మయ్య, గిరిజన పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి రావూరు శ్రీనివాసరావు, రాష్ట్ర దళిత సేన ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.